క్లుప్తంగా

ఇంటింటికీ సీపీఐ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

జగద్గిరిగుట్ట: ఇంటింటికీ సీపీఐ కార్యక్రమాన్ని ఈనెల 14 నుంచి నిర్వహిస్తున్నామని దీనిని జయప్రదం చేయాలని కుత్బుల్లాపూర్ ఏఐటీయూసీ అనుబంధ సంస్థ, స్టోన్ లేయింగ్ వర్కర్స్ యూనియన్ తెలిపింది. శుక్రవారం శ్రీనివాస్‌నగర్‌లోని ఏఐటీయూసీ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి సాయిలు, మజీద్ అధ్యక్షతన ఈ సమావేశ జరిగింది. ముఖ్యఅతిథులుగా ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్‌రావు, మున్సిపల్ జిల్లా అధ్యక్షుడు రాములు హాజరై మాట్లాడారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసరాల ధరలతో ప్రజలు బతికే పరిస్థితి లేదన్నారు. దీనికి కారణమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తిరుగుబాటు చేసి ఎర్రదండు కదం తొక్కాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జహంగీర్, సజీర్ ఆలీ, కమరోద్దీన్, నజీర్, సాయిబాబా, సిరాజ్, ఇర్ఫాన్, చాంద్ పాషా, ఖాజా, మహమూద్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

రవీందర్ రాజుకు వైద్య రత్న అవార్డు



వైద్య రత్న అవార్డు అందుకుంటున్న యోగ శిక్షకుడు రవీందర్‌రాజు

సుభాష్‌నగర్: జీడిమెట్ల డివిజన్ సుచిత్రకు చెందిన యోగా నిపుణుడు, ఆక్యుపంచర్ వైద్యుడు కె.రవీందర్ రాజుకు అరుదైన గౌరవం దక్కింది. వరల్డ్ హెల్త్ డేను పురస్కరించుకుని నగరంలోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో శుక్రవారం పబ్లిక్ హెల్త్ కేర్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీలంకకు చెందిన యూఎన్ఓ డైరెక్టర్ జనరల్ దేశప్రియ చేతుల మీదుగా వైద్య రత్న అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ రాజు మాట్లాడుతూ.. రెండు దశాబ్దాలుగా యోగా, ఆక్యుపంచర్‌లపై ప్రావీణ్యం సాధించి సేవల అందిస్తున్నానని అన్నారు. తనకు ఈ అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జీడిమెట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, మహేష్ గౌడ్, రవి, శివప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

జగద్గిరిగుట్ట: డివిజన్ పరిధిలో అంజయ్యనగర్‌లోని కట్ట మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ దేవాలయ 7వ వార్సికోత్సవం ఘనంగా జరిగింది. ఈ పూజలకు కార్పొరేటర్ జగన్ పాల్గొని ప్రతేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన చేశారు.

మురుగు పరుగులు.. పట్టించుకోరు అధికారులు!



అయోధ్యనగర్ రోడ్డు నుంచి సుభాష్‌నగర్ శివాలయం రోడ్డులో పారుతున్న మురుగు

కుత్బుల్లాపూర్: జీడిమెట్ల డివిజన్ అయోధ్యనగర్ ప్రధాన రోడ్డు నుంచి సుభాష్‌నగర్ శివాలయం మీదుగా వెళ్లే రహదారిపై నిత్యం మురుగు పరుగులు పెడుతోంది. గతంలో అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. జీడిమెట్ల పారిశ్రామికవాడకు వెళ్లే కార్మికులతో పాటు ఆర్టీసీ సేవలు కూడా ఇటువైపుగా ఉన్నాయి. డ్రైనేజీ రోడ్లపై వెళ్తుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

శిల్పారామంలో వసంతోత్సవ్ ప్రారంభం

మాదాపూర్: మాదాపూర్‌లోని శిల్పారామంలో శుక్రవారం నుంచి మూడురోజుల పాటు వసంతోత్సవ్ పేరిట నిర్వహించనున్న నృత్యోత్సవాల వర్క్‌షాప్‌ను నిర్వహించారు. సంగీతనాటక అకాడమీ అవార్డు నాట్యాచార్యులు పండిట్ రాజేంద్ర గంగాని , ఆర్తిశాఖేర్ ఆధ్వర్యంలోని వర్క్‌షాప్‌లో 60 మంది కథక్ కళాకారులు పాల్గొని మెళకువలను నేర్చుకోనున్నారు. నర్తకి నృత్యప్రదర్శనలో పద నర్తనం, హస్త విన్యాసం, అభినయం, తాళ లయ గతుల గురించి అవగాహన కల్పించనున్నారు. ప్రముఖ కథక్ కళాకారిణి అర్చన మిషర్, ఒడిసి కళాకారిణి సస్మితామిశ్ర బృందం జుగల్బంది ప్రదర్శనతో సందర్శకులను అలరించారు. ఇందులో గణేశ వందన, పంచ దేవస్తుతి, సర్గం, బసంత పల్లవి, గురువందన, రాధాకృష్ణ, నృత్య సంగీత్, భారత్ అనోఖారాజ్ తదితర అంశాలను ప్రదర్శించి అలరించారు.



భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



పేట్‌బషీరాబాద్ ప్రెసిడెన్సీ కాలనీలోని ఎల్ బేథల్ చర్చిలో ప్రార్థనలు, పాల్గొన్న క్రైస్తవులు



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా క్రైస్తవులు గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. చర్చీల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన శాంతి ర్యాలీల్లో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

– కుత్బుల్లాపూర్



సుభాష్‌నగర్ బెరాకా చర్చిలో పీవీ రఫాయేల్‌ను సన్మానిస్తున్న పాస్టర్



జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రంగారెడ్డిబండ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



జగద్గిరిగుట్ట రాజీవ్‌గృహకల్పలో ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

'నిరంకుశ పాలనతో ప్రజలు విసిగిపోయారు'

జగద్గిరిగుట్ట: రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ పాలనతో ప్రజలు విసిగిపోయారని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంతరెడ్డి అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూమ్‌నగర్‌లో ఆయన పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసిన హన్మంతరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నిత్యవసరాల ధరలను తగ్గించడంతో పాటు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్‌ను అందిస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో ప్రజల కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు.



మగ్దూమ్‌నగర్‌లో కరపత్రాలను అందజేస్తున్న కొలన్ హన్మంతరెడ్డి

ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు గణేష్, శ్రీనివాస్‌చారి, వీరారెడ్డి, అంజిరెడ్డి, జేమ్స్, సిద్దినోళ్ల సంజీవరెడ్డి, పండిరావు, వేణు, గురుమూర్తి తదితరులు ఉన్నారు.

వైద్య సేవలను అందుబాటు ధరల్లో అందించాలి



ఆరోగ్య దినోత్సవంలో పాల్గొన్న జేడీ లక్ష్మీనారాయణ, ఆస్పత్రి చైర్మన్ శివరామరాజు

నిజాంపేట్: బాచుపల్లిలోని ఎస్ఎల్‌జీ ఆస్పత్రిలో శుక్రవారం జరిగిన అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవంలో మాజీ సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆస్పత్రి చైర్మన్ దండు శివరామరాజు మాట్లాడారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాముఖ్యత ఇస్తూ వైద్య శిబిరాలు సైతం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... సంక్లిష్టకరమైన శస్త్ర చికిత్సలు నిర్వహిస్తూ ఎస్ఎల్‌జీ అగ్రగామిగా నిలుస్తోందన్నారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందుబాటు ధరల్లో అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోమరాజు, వివిధ విభాగాల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ సంఘాలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



బీజేపీ నేత భరత సింహారెడ్డిని కలిసిన రాఘవేంద్ర కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు

కుత్బుల్లాపూర్: సంక్షేమ సంఘాలు కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి అన్నారు. జీడిమెట్ల డివిజన్ రాఘవేంద్రకాలనీ అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులు శుక్రవారం భరతసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నూతన కార్యవర్గ సభ్యులను సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఉమాపతి, బాలరాజ్, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, కోటేశ్వర రావు, ఉపేందర్, శ్రీరామ్, సాయిబాబు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్‌సీ ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స

కుత్బుల్లాపూర్: చింతల్‌లోని ఆర్ఎస్‌సీ ఆస్పత్రి వైద్యులు అరుదైన శస్త్రి చికిత్స నిర్వహించి ఓ మహిళ గర్భాశయం నుంచి 4 కిలోల కణతిని తొలగించారు. వివరాల్లోకి వెళితే.. మంకు నిర్మల (40) అనే మహిళ గత కొద్ది నెలలుగా కడుపు నొప్పితో బాధ పడుతోంది. ఈ నేపథ్యంలో పలు ఆస్పత్రిలో చూపించుకున్నా నొప్పి మాత్రం తగ్గలేదు. దీంతో చింతల్‌లోని ఆర్ఎస్‌సీ ఆస్పత్రి వైద్యులను సంప్రదించగా నిర్మలకు స్కానింగ్ నిర్వహించి ఆమె గర్భాశయంలో కణతి ఉందని ధ్రువీకరించారు. వైద్యులు శంకర్‌రెడ్డి, స్వాతిరెడ్డి, రమ్యల ఆధ్వర్యంలో నిర్మలకు శస్త్ర చికిత్స నిర్వహించి కణతిని తొలగించారు. ప్రస్తుతం మహిళ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. కొద్ది రోజులు వైద్యుల పర్యవేక్షణలో ఉంచి తదుపరి డిశ్చార్జ్ చేయనున్నామని ఆస్పత్రి యాజమాన్యం పేర్కొంది.



కణతిని చూపుతున్న ఆర్ఎస్‌సీ వైద్యులు శంకర్‌రెడ్డి, స్వాతిరెడ్డి, రమ్య

ఉచిత దంత వైద్యశిబిరం

హఫీజ్‌పేట్ : ప్రపంచ ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం మియాపూర్ మాతృశ్రీనగర్‌లోని పోతుకూచి సోమ సుందరం సామాజిక సేవా సంస్థలోని విద్యార్థులకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. చందానగర్‌లోని స్మిత దంత వైద్యశాల డా.శ్రీధర్‌రెడ్డి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా రామస్వామి యాదవ్ మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం ఉండాలంటే నిత్యం నడక, వ్యాయామం, ధ్యానం, సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు పండ్లు, తృణధాన్యాలు తీసుకోవడం వలన ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు, అసోసియేషన్ సభ్యులు మల్లేష్, వాణి సాంబశివరావు, డాక్టర్ కౌశిక్, పాలం శ్రీను, విష్ణు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూ ఇంజినీరింగ్ కాలేజీకి కంప్యూటర్ ల్యాబ్



ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్ ఇంజినీరింగ్ కాలేజీకి మహర్దశ పట్టింది. శుక్రవారం అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యధునిక కంప్యూటర్‌ల ల్యాబ్‌ను ప్రారంభించారు. కళాశాల అభివృద్ధికి దేశ విదేశాల్లో ఉన్న పూర్వవిద్యార్థులు అధికంగా సహాయం అందిస్తున్న విషయం విధితమే. పది రోజుల క్రితం కోల్ ఇండియా లిమిటెడ్ కంపెనీ అధికారులైన పూర్వవిద్యార్థులు కొత్తగా స్థాపించిన మైనింగ్ ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది వేతనాలకు విరాళంగా రూ.3 కోట్లను డిపాజిట్ చేసిన విషయం విధితమే. పూర్వ విద్యార్థులతో పాటు అమెరికాకు చెందిన ఓ స్వచ్ఛంద సంస్థకు దరఖాస్తు చేసుకోగా సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. అమెరికాకు చెందిన ఎస్ అండ్ పీ గ్లోబల్ కంపెనీ యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ (యూడబ్ల్యూ హెచ్) అనే అంతర్జాతీయ ఎన్‌జీఓ ద్వారా ఇంజినీరింగ్ కాలేజీకి 76 అత్యధునిక 13 జనరేషన్ కంప్యూటర్లతో పాటు 48 బ్యాటరీలు, 2 యూపీఎస్, 2 వీడియో కాన్ఫరెన్స్ కిట్లు స్మార్ట్ బోర్డులు, ఇంజినీరింగ్ 41 మంది విద్యార్థినులకు ఫెలోషిప్‌లను అందిస్తున్నట్లు ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరామ్ వెంకటేష్ పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలి

అమీర్‌పేట: ప్రభుత్వ ఆస్పత్రులు ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెల్లాల రామ్మోహన్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాయల సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం అమీర్‌పేటలోని 50 పడకల ఆస్పత్రిలో రోగులకు పండ్లు, మజ్జిగ, నాలుగు రకాల హార్లిక్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ... నూతనంగా నిర్మించిన ఆస్పత్రి పరిసరాల పరిశుభ్రత, వార్డుల నిర్వాహణ అద్వితీయంగా ఉందన్నారు. సేవాసమితి వ్యవస్థాపకుడు ఆర్.సి.కుమార్ మాట్లాడుతూ... పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో పాటు నిత్యం కొద్దిపాటి వ్యాయామం చేయాలని సూచించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ దశరథ్, డాక్టర్ వినాయక్, సేవా సమితం ప్రతినిధులు అద్దంకి హేమలత, విజయశ్రీ, మోర్ల అమరేశ్వరి, నాగరేఖ పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉండాలంటే దినచర్యలో వ్యాయామాన్ని చేర్చాలి

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా 5కే మారథాన్



5కే మారథాన్‌లో పాల్గొన్న యువతి యువకులతో కళాశాల యాజమాన్యం సిబ్బంది

దుండిగల్: రన్నింగ్, జాగింగ్‌లతో పాటు ఫిజికల్ ఫిట్‌నెస్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని ఎంఎల్ఆర్ఐటీ కళాశాల, అరుంధతీ ఆస్పత్రి సౌజన్యంలో 5కే మారథాన్‌ను నిర్వహించారు. ఈ మారథాన్‌ను యువతి, యువకులకు, 35 సంవత్సరాలు పైబడిన వారికి వేర్వేరుగా నిర్వహించారు. ఈ మారథాన్‌ను కళాశాల చైర్మన్ మర్రిలక్ష్మారెడ్డి,ప్రిన్సిపల్ శ్రీనివాసరావు ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూత్రాన్ని పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ సైదానాయక్, అరుంధతీ ఆస్పత్రి డీన్ డాక్టర్ ఉదయ్‌కిరణ్, 20 కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజు దినచర్యలో వ్యాయామాన్ని చేర్చాలని మర్రిలక్ష్మారెడ్డి అన్నారు. రోగాలకు దూరంగా ఉండాలంటే నడక, రన్నింగ్, జాగింగ్, వ్యాయామం, సైక్లింగ్‌లు తోడ్పడతాయని సూచించారు. కండరాలను ఆరోగ్యంగా ఉంచాలంటే వ్యాయామం చేయాలన్నారు. ఈ సందర్భంగా మారథాన్‌లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.

'బీజేపీ పాలనలో ధరలు ఆకాశాన్నంటాయి'

రంగారెడ్డినగర్: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం హయాంలో దేశ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి సాయిలుగౌడ్, జాతీయ సమితి సభ్యుడు యూసఫ్ అన్నారు. శుక్రవారం షాపూర్‌నగర్‌లోని ఏఐటీయూసీ కార్యాలయంలో సదానంద్ అధ్యక్షతన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ స్థాయి కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన సాయిలుగౌడ్, యూసూఫ్ మాట్లాడారు. బీజేపీ పాలనలో నిత్యవసరాల ధరలు ఆకాశాన్నంటాయని అన్నారు. ప్రతి వస్తువుపై జీఎస్టీ పేరుతో పన్నులు వసూలు చేస్తున్న నగదు ధనిక వర్గాల జేబుల్లోకి వెళ్తున్నాయని ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 2 కోట్ల ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతులు, కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు చేసి రాజ్యాంగం కల్పించిన హక్కును కేంద్రం కాలరాస్తోందని ఆరోపించారు. ఈనెల 9న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే వామపక్షాల పార్టీల రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు పాలబిందెల శ్రీనివాస్, నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్, సహాయ కార్యదర్శి రాము, వెంకటేష్, కృష్ణ, చంద్రయ్య, నర్సయ్య, అశోక్‌రెడ్డి, అఖిల భారత యువజన సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు సంతోష్, వెంకటేష్, డీహెచ్‌పీఎస్ నాయకులు ఎల్లయ్యో, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

'బీసీలు రాజ్యాధికారం సాధించాల్సిన అవసరం ఉంది'



సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

కుత్బుల్లాపూర్: భావసారూప్య పార్టీలు, ప్రజా సంఘాలు, సామాజిక న్యాయవాదులు, సామాజిక ప్రజాస్వామ్య వాదులందరూ ఒక వేదికపైకి వచ్చి సామాజిక తెలంగాణ ఫ్రంట్ ఏర్పాటు చేస్తామని ఫ్రంట్ కన్వీనర్ బొంగు ప్రసాద్‌గౌడ్ అన్నారు. ఈ నెల 11న జ్యోతిరావుపూలే జయంతిని పురస్కరించుకుని నగరంలోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరుగున్న తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ ఆవిర్భావ సభకు సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం కొంపల్లిలోని లాస్య ఫౌండేషన్ కార్యాలయంలో ఆవిష్కరించారు.

◆ ఈ సందర్భంగా ప్రసాద్‌గౌడ్ మాట్లాడుతూ.. ఈ ఆవిర్భావ సభకు ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరజ్ మండల్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ ఫ్రంట్‌కు చైర్మన్‌గా ప్రొఫెసర్ మురళీ మనోహర్, కోచైర్మన్‌గా మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరు మురళి ఉన్నారని పేర్కొన్నారు.

◆ నంతరం లాస్య ఫౌండేషన్ అధినేత వెంకటేశ్ యాదవ్ మాట్లాడుతూ... బీసీలు రాజ్యాధికారం సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆ దిశగా ఫ్రంట్ పని చేస్తుందని పేర్కొన్నారు.

◆ సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ.. సామాజిక తెలంగాణ కోసం మరో రాజకీయపోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ ఏర్పడిందని తెలిపారు. తెలంగాణలో సామాజిక ప్రజాస్వామ్యాన్ని చంపేశారన్నారు. ప్రజాస్వామ్యానికి విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

◆ ఈ కార్యక్రమంలో ఫ్రంట్ కో.కన్వీనర్లు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర, కేవీ గౌడ్, తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, కె.గౌతమ్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌కు చెందిన కొమ్మూరి వెంకటేష్ యాదవ్, పుల్లయ్య యాదవ్, రమణ యాదవ్, కళ్యాణ్ యాదవ్, మల్లికార్జున యాదవ్ పాల్గొన్నారు.

సిన్టిలేషన్... నృత్య తరంగ్

బాచుపల్లిలోని వీఎన్ఆర్ విజ్ఞాన్‌జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (వీఎన్ఆర్ వీజేఐఈటీ) కళాశాలలో గురువారం రాత్రి సిన్టిలేషన్స్ ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. కళాశాలకు చెందిన లైవ్‌వైర్ విద్యార్థి కూటమి సభ్యులు పాశ్చాత్య నృత్యాలతో అలరించారు. ఈ నృత్య తరంగ్ ఆహూతులను ఉత్తేజపరిచింది. డీజే స్టార్స్, డీజే దానిక, డీజే ఆర్‌వీ, ఎలక్ట్రానిక్ డ్యాన్స్, మ్యూజిక్ షోలతో రంగు రంగుల ఎల్ఈడీ వెలుగుల మధ్య విద్యార్థులు ఉత్సాహంగా చిందులు వేశారు. సుమారు 2వేల మంది విద్యార్థులు సిన్టిలేషన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

– నిజాంపేట్



మ్యూజిక్ క్లబ్ సైనో





బహదూర్‌పల్లిలోని మహీంద్రా యూనివర్సిటీలో శుక్రవారం రాత్రి టెక్నో – కల్చరల్, మేనేజ్‌మెంట్ ఫెస్ట్ ఈదర్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ ఫెస్ట్‌లో సాహిత్య, ఉపన్యాస పోటీలతో స్టార్టప్ ఐడియా మారథాన్, క్విజ్‌లు, మూవీ మారథాన్, ఎడ్వంచర్ మిస్టరీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్‌ను మ్యూజిక్ క్లబ్ సైనోలో నిర్వహించగా ప్రముఖ హిపాప్ డ్యాన్సర్ దినేష్ చార్లెస్ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. మ్యూజిక్ క్లబ్ సైనోలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

– సుభాష్‌నగర్